www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 26, జూలై 2024
పేజీలు: 04




# సెంట్రల్ బడ్జెట్‌పై కడియం కావ్య

## వికసిత్ భారత్ కాదు వివక్ష భారత్

# ఫైర్..

- తెలంగాణకు ఒక చీకటి బడ్జెట్..

- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో రాష్ట్ర బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు విఫలం
- కిషన్‌రెడ్డి, బండి సంజయ్ , బీజేపీ ఎంపీలకు తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదు
- తెలంగాణ బిజెపి నాయకులను ప్రజలు ప్రశ్నించాలి
- తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తాం



వరంగల్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి)-జూలై 25:

ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు ఒక చీకటి బడ్జెట్ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా బడ్జెట్ పెడుతున్నామని చెప్పిన కేంద్రం తెలంగాణపై వివక్ష చూపుతూ, మిగతా 2లో..



# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పరకాల సబ్ రిజిస్టర్

వివరాలు 02లో..

# అచ్చంపేట మున్సిపాలిటీ అస్తవ్యస్తం

- అధికారులకు నగరంలో ఉన్న ప్రజల అవసరాలు పట్టవా?
- ఒకటే దుర్వాసన.. చెత్తాచెదారం.. దోమలు ఈగల బెడద..
- ఇది అచ్చంపేట మున్సిపాలిటీ తీరు.?



వివరాలు 02లో..



## ఆగమైపోతున్న ఆటో డ్రైవర్ల బతుకులు

- పట్టించుకోని ప్రభుత్వం
- ఏడు నెలల కాలంలో సుమారు 60మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు
- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సమస్యల పై మాట్లాడాలని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ని వారి నివాసంలో కలిసి మెమోరండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వేముల మారయ్య మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో డ్రైవర్ల బతుకులు ఆగమైతున్న పట్టించుకోని పాపకారి ప్రభుత్వం అని ఆయన అన్నారు ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఏటా 12 వేల రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ఏడు నెలల కాలంలో సుమారుగా 60 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఆటో డ్రైవర్ల పక్షాన అసెంబ్లీలో నిలదీయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, ఆటో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పూలే నిరంజన్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ,శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ రంగాల ప్రాధాన్యత గుర్తించి కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు చేయాలి

ఒక న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్)-జూలై 25:

2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం, దళిత, గిరిజన, విద్యా, వైద్య రంగాలకు కేటాయింపులను స్వాగతిస్తున్నాం. గత 10 సంవత్సరాలలో కేటాయింపులు జరిగినప్పటికీ పూర్తిగా ఖర్చు చేయలేదు. దళిత, గిరిజన ఉప ప్రణాళికలో ఏనాడూ 60 శాతానికి మించి వ్యయం చేయకపోవడం వల్ల ఆ వర్గాలు దారిద్ర్యం నుంచి బయట లేదు. అందువల్ల ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులను పూర్తిగా ఖర్చు చేయాలని సీపీఐ(ఎం) కోరుతున్నది. వ్యవసాయ రంగంలో రైతు రుణమాఫీ, రైతుభరోసా, రైతుభీమాతో పాటు, వ్యవసాయ పరిశోధనలకు రు.72659 కోట్లు కేటాయింపులు చేశారు. విద్యా, వైద్యానికి చేసిన కేటాయింపులు గతంలాగే ఉన్నాయి. రాష్ట్రంలో అక్షరాస్యత 66శాతం దాటడంలేదు. సాక్షరత మిషన్ లాంటి పథకాలను తొలగించడం, ప్రభుత్వ పాఠశాలలకు భవనాలు, ఇతర సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రయివేటు విద్యాలయాలకు ఆకర్షించబడుతున్నారు. వైద్యరంగానికి కేటాయించిన నిధులు కూడా బస్తీ దవాఖానాలకు, గ్రామ దవాఖానాలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు సరిపోవు. విద్యా, వైద్య రంగంలో ప్రభుత్వాలు తగు శ్రద్ధ చూపకపోవడంవల్ల ప్రయివేటు రంగాలకు ఆకర్షించబడుతున్నారు. ఈ రెండు రంగాలకు కేటాయింపులు పెంచాల్సిన అవసరం వున్నది.

# సెంట్రల్ బడ్జెట్‌పై కడియం కావ్య ఫైర్

(మొదటిపేజీ తరువాయి..)

కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. భారతదేశమంటే ఆంధ్రప్రదేశ్ బీహార్లే కాదని అన్నారు. ఈ రెండు రాష్ట్రాల అభివృద్ధి చేస్తే దేశం అభివృద్ధి చెందుతుందా అని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీ తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడారు.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజల ఆశలపై నరేంద్ర మోడీ నీళ్ల చల్లారని వరంగల్ ఎంపీ కడియం కావ్య మండిపడ్డారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే లేదని, గిరిజన యూనివర్సిటీకి కేటాయింపులు లేవని, పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల కోసం ప్రవేశపెట్టినట్లుగా బడ్జెట్ ఉందని, ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు పలికిన రెండు రాష్ట్రాలకే అధిక మొత్తంలో కేటాయింపులు ఉన్నాయని వెల్లడించారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన వరంగల్ లో యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయం, మరియు వేయి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదన్నారు. దేశంలో రెండో కుంభ మేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారక్క జాతరకు జాతీయ హెూదా ఎందుకు ఇవ్వడంలేదని



ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్న బీజేపీ రాష్ట్ర ఎంపీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో రాష్ట్ర బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు విఫలమయ్యారని అన్నారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎంపీలకు తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. బిజెపి నాయకులను ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రనికి నిధులు తెచ్చే బాధ్యత వారిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన కాంగ్రెస్ ఎంపీలందరం కొట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులకు మొండిచేయి చూపించారన్నారు. తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు, హైదరాబాద్ - భూపాల పల్లి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు ఊసే లేదన్నా రు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ఎందుకు ఇవ్వలేదన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ జరగలేదని చెబుతూన్న కేంద్ర బీజేపీ లక్ష ఉన్న సింగరేణి ఉద్యోగాలు50 వేలకు ఎలా పడిపోయాయో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగాల కల్పనపై కేంద్రం స్పష్టత ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసుకుంటూ వస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని గొప్పగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నప్పటికీ కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరింత ఉద్యమిస్తామని, తెలంగాణకు జరిగిన అన్యాయంపై మంత్రులకు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగే వరకూ మా పోరాటం కొనసాగిస్తామని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.

# అచ్చంపేట మున్సిపాలిటీ అస్తవ్యస్తం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్ న్యూస్)-చారగొండ వెంకటేష్, జులై 25:

అచ్చంపేట నగర పంచాయతీ పరిధిలోని 20 కౌన్సిలర్ వార్డులు ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డులలో పారిశుద్ధ్యం పడకేసినట్లుగా తయారైంది. ఎక్కడ చూసినా ప్రధాన రోడ్ల మార్గం వెంట గుంతలు, ముళ్ళ కంపలు, చెత్తాచెదారం, దుర్వాసన, ఈగలు దోమలు తో అచ్చంపేట పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ కాలం వెల్లదిస్తున్నారు. ఆయా వార్డులలో పారిశుధ్య లోపం వలన ప్రజలు విస్కు చెంది వేచారి తమ గోడును ఎవరికి చెప్పుకాలో అర్థం కాక ఎన్నోసార్లు మున్సిపాలిటీ కార్యాలయంలో వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేకపోయిందని కాలనీల ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అచ్చంపేట ఇళ్ల పట్టాల విషయంలో, అభివృద్ధి కావాలంటే మున్సిపాలిటీలో అధికారికంగా ఇంటి రుసుం వేళల్లో వసూలు చేస్తూ.... కాలనీ సమస్యలపై కమిషనర్ కన్నెత్తి కూడా చూడడం లేదని పట్టణ ప్రజలు క్షేత్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. అచ్చంపేట అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లే అధికారులే తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం పై మా సమస్యలు గోడును ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక దుర్వాసనతో బిక్కుబిక్కుమంటూ రోజులు గడిపేస్తున్నామని ఆయా కాలనీ వాసుల ప్రజలు అంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇండ్ల పైన పన్నుల రూపంలో అధిక ధరలు మోపుతూ గృహ నిర్మాణదారుల నడ్డి విరుస్తూ నారే తప్ప.... అభివృద్ధి చేయడంలో అధికారులు ఆవిడ దూరంలో ఉంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. వర్షకాలం సీజన్ కావడంతో ఇండ్ల పక్కన గుంతల్లో నీరు పేరుకుపోయి దోమలు ఈగలు అధికమై పోతున్నాయని పట్టణ ప్రజలు అంటున్నారు. అచ్చంపేట నగర మున్సిపాలిటీ పై సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల అవసరాల కొరకు అధికారులు పనిచేసే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.






## శ్రీశైలంకు వరద పోటు

### - జూరాల ప్రాజెక్టు నుండి వరద ఉద్ధృతి

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, జులై 25:

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు వరద నీరు రావడం పట్ల నిండుకుండలా మారడం పట్ల జూరాల 43 గేట్ల నుండి 1.80 లక్షల క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో ఉండగా..మొత్తం దిగువకు 1.81 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారని అధికారులు తెలిపారు. జూరాలకు ఈనెల 18వ. తేదీ నుండి 24వ. తేదీ వరకు 6 రోజుల్లోనే 60 టీఎంసీల వరద నీరు వచ్చి చేరిందన్నారు. ఆల్మట్టి నుండి దిగువకు వరద నీరు 1.97 రాగా నారాయణపూర్ నుంచి 2 లక్షల క్యూసెక్కుల నీరు వదులుతున్నారని తెలిపారు. వరద నీరు మరింత పెరిగే అవకాశం ఉండడంతో శ్రీశైలం ప్రాంతానికి నీటిని వదలడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. శ్రీశైలం డ్యాం వరద నీరు వచ్చి చేరడంతో నిండుకుండలా మారుతుంది. డ్యామును తిలకించేందుకు ప్రజలకు తండోపతండాలుగా తరలివస్తున్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడిన పరకాల సబ్‌రిజిస్టర్

పరకాల, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 25:

హన్మకొండ జిల్లా పరకాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించి సబ్ రిజిస్టార్ సునీత, ప్రైవేట్ డాక్యుమెంట్ ఆపరేటర్ బి .నరేష్ ను రెడ్‌హ్యాండెడ్‌గా గురువారం పట్టుకున్నారు. గిఫ్ట్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రైవేట్ డాక్యుమెంట్ ఆపరేటర్ బి .నరేష్ ను సంప్రదించగా డబ్బులు డిమాండ్ చేయడంతో శ్రీనివాస్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రూ. 80,000 నగదు ఇస్తుండగా సబ్ రిజిస్టర్ తో పాటు, ప్రైవేటు ఆపరేటర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# వీధి కుక్కల సమస్యను పరిష్కరిస్తాం

## మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జులై : 25



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎనిమల్ కంట్రోల్ డ్రగ్స్ ద్వారా ప్రభుత్వం ఇచ్చిన 315 జీవో ప్రకారం కుక్కల బెడదను నియంత్రించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా కమిషనర్ గోల్కొండ నరసయ్య లు అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమకు ఫిర్యాదులు వస్తున్నాయని కుక్కల దాడిలో మనుషులకు ప్రాణాలకు హాని జరిగే విధంగా ఉన్నాయని రాష్ట్రంలో జరిగిన సంఘటన గుర్తు చేశారు కుక్కల బెడదను తగ్గించడానికి మున్సిపాలిటీలోని ప్రజలు సహకరించాలని పెంపుడు కుక్కలను వీధుల్లో తిరగకుండా కట్టడి చేసుకోవాలని కోరారు గుంపులు గుంపులుగా ఉన్న కుక్కల వద్దకు జనసంచారం ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆదేశించిన విధంగా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కుక్కల బెడదను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకీయోద్దీన్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి తీరాలి

### – జిల్లా ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జూలై 25:



గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని నాగర్ కర్నూలు జిల్లా ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవేల్లి యశ్వంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ఉన్న టీజీడబ్ల్యూ ఆర్ ఎస్ బాలికల గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రిన్సిపాల్ రూప దేవి తో ఎన్ ఎస్ యూ ఐ నాయకులు కలిసి హాస్టల్ పరిసర ప్రాంతాలను సందర్శించిన అనంతరం డార్మేమెంటరీ రూమ్ దగ్గరికి వెళ్లి విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వాలని ప్రిన్సిపాల్ కోరారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు సక్రమంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ మండల పార్టీ అధ్యక్షుడు బాల నారాయణ, జనరల్ సెక్రెటరీ హరిచంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ బాధితులకు జైలు

### –పట్టణ ఎస్సై జయన్న

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురిని జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి శ్రీలత జైలుకు పంపినట్లు పట్టణ ఎస్సై జయన్న తెలిపారు. చిన్నచింతకుంట మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ కు 2 రోజులు, వనపర్తి పట్టణానికి చెందిన రాంబాబు కు 2 రోజులు, పెద్దమందడి మండలం, దొడగుంటపల్లికి చెందిన కె. ప్రవీణ్ కు 1 రోజు, వనపర్తి పట్టణానికి చెందిన ఈశ్వర్ ప్రసాద్ కు జడ్జి ఒక రోజు జైలు శిక్ష వేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నలుగురిని గురువారం జైలుకు పంపామని, ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే నిధులతో 31 ఎల్ఈడి లైట్లు మంజూరు



### – ఎమ్మెల్యే పై మాచారం గ్రామస్తులు హర్షం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జూలై 25:

అచ్చంపేట శాసనసభ్యుడు చిక్కుడు వంశీకృష్ణ నిధులతో మాచారం గ్రామానికి 31 ఎల్ఈడి లైట్స్ మంజూరు కావడం పట్ల కాలనీవాసులు హర్షధ్వనాలు పరుస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే కాలనీ విద్యుత్ విలువలతో నింపేందుకు ఒకేసారి 31 ఎల్ఈడి లైట్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రేణయ్య తెలిపారు. గ్రామంలోని ప్రధాన మెయిన్ రోడ్ల వెంట ఎల్ఈడి లైట్లు అమర్చడం జరుగుతుందని రైన్ అయ్యే తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి ఎల్ఈడీ లైట్లు మంజూరు చేయించిన ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంత బాలకృష్ణయ్య, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జక్క రామాంజనేయులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య, ఏడేల్లి సైదులు, కృష్ణయ్య, రాజయ్య, రామకృష్ణ, శ్రీనివాసులతో పాటు మరికొంతమంది పాల్గొన్నారు.



# అతివేగంతో లారీని ఢీకొని ముగ్గురి మృతి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 25

సంగారెడ్డి జిల్లా కంది మండలం నాందేడ్,అకోలా, జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని బైకు ఢీకొని ముగ్గురు మృతి చెందిన సంఘటన గురువారము చోటు చేసుకుంది. పుల్కల్ మండలము గంగోజిపేట గ్రామానికి చెందిన సందీప్ నవీన్ గోంగూలూరు కు చెందిన అభిషేక్ లు కందిలోని అక్షయపాత్రలో పని చేసేందుకు బైక్పై న వెళ్తున్నారు. ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు వీరి గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి

# ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

### యలమంచిలి వెంకటేశ్వరరావు మానుకోట జిల్లా అధ్యక్షులు

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 25

పట్టణ కేంద్రంలోని కంటాయపాలెం రోడ్డులో గల చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో బిజెపి తొర్రూర్ అర్బన్ మండల అధ్యక్షుడు అలిసేరి రవిబాబు అధ్యక్షతన గురువారం తొర్రూర్ రూరల్ అండ్ అర్బన్ మండలాల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానుకోట జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మండల, గ్రామీణ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. వర్షాకాలం ఆరంభమై రెండు నెలలు పూర్తికావస్తున్నఇంతవరకు రైతుబంధు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుబంధు కు నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్, మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, నిరుద్యోగులకు



₹4,000 ల నిరుద్యోగ భృతి వీటికి తోడు ఆసరా పెన్షన్లు సమయానికి రాక వృద్ధులు నాన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఈ ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసేంతవరకు రైతులు యువత నిరుద్యోగులు పెన్షనర్లతో సహా

**యావత్ తెలంగాణ ప్రజల పక్షాన**

భారతీయ జనతా పార్టీ పోరాటాన్ని ఉధృతం చేయాలని ఈ సమావేశంలో బిజెపి పార్టీ పిలుపునిచ్చింది. అంతేకాకుండా ధరణి పేరుతో చాలా మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని మేము అధికారంలోకి రాగానే ధరణిని ఎత్తివేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఆ దిశగా అడుగులు వేయలేదని, కావున వెంటనే ధరణిని ఎత్తివేసి ప్రజలకు అండగా ఉండాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. మండలంలోని వివిధ గ్రామాలలోని తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వం చే నిర్మించబడి నిరుపయోగంగా ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులను ఎంపిక చేసివారికి అందించాలని, సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసి వెంటనే నిధులు విడుదల చేసి నిరుపేదలను ఆదుకోవాలని పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఈగలు దోమలతో వర్షాకాలంలో వంట రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందని పట్టణ కేంద్రంలో చెత్త సేకరణ వాహనాలు పది రోజులకు ఒకసారి రావడం వల్ల ఇండ్లలో నిల్వ ఉన్న చెత్త ద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కుక్కల స్వైర విహారంతో రోడ్లపై వెళ్లే మహిళలు ప్రయాణికులు, పిల్లలు వాహనదారులు, కూడ భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

మండల కేంద్రంలో వివాహాది శుభకార్యాలు జరుపుకొనుటకు ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో చాలామంది పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారి కోసం తొర్రూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఒక కళ్యాణమండపాన్ని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హాలో అంశాలతో కూడిన రాజకీయ తీర్మానాలను గురువారం జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొలుపుల శంకర్, తొర్రూర్ రూరల్ మండలాధ్యక్షులు కస్తూరి పులేందర్, ప్రధాన కార్యదర్శి కొండ యాకన్న, బిజెపి మండల నాయకులు చెన్నోజు వెంకటేశ్వర్లు, కందగట్ల సోమశేఖర్, కిన్నెర యాదగిరి, రవితేజ, బషీర్, శేఖర్, భాస్కర్, కుమారస్వామి, సోమాని సంతోష్, అశోక్, వెంకటేష్, రవి, సందీప్, రామ్మూర్తి, ఇసాక్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమ బడ్జెట్



## ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జులై : 25**

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యా వైద్య వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత కల్పించడం పట్ల గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగిస్తూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ఏడు మాసాల్లోనే ప్రజల సంక్షేమం కోసం ఆశాజనకమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని , రాష్ట్ర అభివృద్ధి కోసం వైద్య ఆరోగ్య శాఖకు 11.468 కోట్లు విద్యా శాఖకు 21.292 కోట్లు గృహజ్యోతికి 2.418 కోట్లు గృహ జ్యోతి పథకానికి 2.418 కోట్లు ఎస్సీ సంక్షేమానికి 33.124 కోట్లు ఎస్టీ సంక్షేమానికి 17.05 6 కోట్లు మైనార్టీల సంక్షేమం కోసం 3,0 03 కోట్లు పరిశ్రమల శాఖకు 774 కోట్లు వ్యవసాయ నీటిపారుదల శాఖకు 22.31 కోట్లు కేటాయించగా అన్ని సంక్షేమ పథకాల కోసం 2.91 , 150 కోట్లతో బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవే శపెట్టడం జరిగిందని ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం ఎస్సీ ,ఎస్టీలకు 6 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వ మందిస్తుందని నక్కా రాములు గౌడ్ పేర్కొ న్నారు. గత ప్రభుత్వ పాలనలో గొర్రెల పెంపకం దళిత బంధు పథకాలలో అధికార పార్టీ నేతలు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు అజ్గర్ , పట్టణ రైతు సేవ అధ్యక్షులు మల్లారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు జంగం వెంకట్ గౌడ్ ,డప్పు గణేష్ , దయ్యాల యాదగిరి, శ్రావణ్ కుమార్, అజీమ్, ఆంజనేయులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి మండలం అచ్యుతాపురం ప్రభుత్వ పాఠశాలలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నల్లవోతుల అరవింద్ సోదరుడు వరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జన్మదినోత్సవాలకు హంగు ఆర్భాటాలతో కేకులు కోసి మద్యం, మాంసం వంటకాలతో విందు భోజనాలు ఏర్పాటు చేసి సంస్కృతి, సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తున్న నేటి తరుణంలో వరుణ్ కుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేసేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ డబ్బులు వృధా చేయకుండా ఇలాంటి కార్యక్రమాలకు ఉపయోగిస్తే సమాజంలో అసమానతలు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భర్త ఆశన్న నాయుడు, గాంధీ, బిజెపి ఇన్చార్జ్ ఆదిత్య, తరుణ్, వంశీ మోహన్, సురేష్, రాజశేఖర్, రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేకాటరాయుళ్లను పట్టుకున్న ఎస్సై సృజన్ కుమార్

**దేవరుప్పుల. (నేటి ఫోకస్ న్యూస్ ప్రదినిధి సైదులు) జులై 25**

చిన్నమాడురు గ్రామంలో ఊరు బయట ముగ్గురు వ్యక్తులు పేకాట అడుచుండగా దేవరుప్పుల మండల ఎస్ఐ సృజన్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి రూ 5750వేలు, 2 సెల్ ఫోన్ లు వారి వద్ద పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇక మీదట దేవరుప్పుల మండల పరిధిలో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయబడుతాయని,పాన్ షాపులలో,కిరాణా షాపులలో డ్రగ్స్,గంజాయి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అందరికీ ఆమోదయోగ్యంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

### – మండల కో ఆప్షన్ నెంబర్ రహీం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జులై 25:**

తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెలువరించిన బడ్జెట్ సామాన్యుల నుండి అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని, రూ.2 లక్షల 93 వేల కోట్ల బడ్జెట్ను అందర్నీ ఆనందపరిచే విధంగా కేటాయించారని అమ్రాబాద్ మండల కో ఆప్షన్ నెంబర్ రహీం అన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్రాబాద్ మండలం మున్నూరు గ్రామంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... విద్యా, వైద్య, వ్యవసాయ, మహిళా సంక్షేమ గృహ నిర్మాణానికి ఉపాధి డెవలప్మెంట్ ఎస్టీ ఎస్సీ బీసీ ఓ బి సి మైనార్టీలు అందరికీ ఆమోదయోగ్యంగా బడ్జెట్ ని రూపొందించారని



అన్నారు. అందరికీ ఆమోదంలాగే భారత దేశంలోని చరిత్ర ఆత్మకమైనటువంటి రైతుల రుణమాఫీ ఏకకాలంలో రూ. 2 లక్షలు 31 వేల కోట్లను బ్యాంకు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని కోఆప్షన్ నెంబర్ రహీం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సంబు వెంకటరమణ, మా జీ వైస్ ఎంపీపీ పెర్మల వెంకటేశ్వర్లు, నాయకులు జూలూరి సత్యనారాయణలు పాల్గొన్నారు.

## బడ్జెట్ అన్ని వర్గాలకు లాభం చేకూర్చే విధంగా ఉంది

### – యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్, జులై 25:**



ప్రస్తుత బడ్జెట్లో ఎస్సీ సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో యూత్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ మాట్లాడుతూ....

ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు ఆమోద యోగ్యంగా ఉందన్నారు...వ్యవసాయ , విద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నరన్నారు. రుణ మాఫీ వచ్చే నెల ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి అవుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అచ్చంపేట ఎంఎల్ఏ డాక్టర్ వంశీకృష్ణకు ప్రత్యేక ధన్యవాదములు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజ్ గోపాల్, మండలి లోకనాదంలు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యకు సరిపోని కేటాయింపు

### తె. సా రచయితల సంఘం రాష్ట్ర,జిల్లా అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, ఇమ్మడి రాంబాబు

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జులై 25**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో విద్యకు గతంలో కన్నా ఎక్కువ కేటాయింపు జరిగినప్పటికి ఆ నిధులు సరిపోవని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ గత సంవత్సరం 2,90,000 కోట్ల బడ్జెట్ లో విద్యకు 19,093 కోట్లు కేటాయించారని ఈ సంవత్సరం 2,91,000 కోట్ల బడ్జెట్ లో 21,292 కోట్లు కేటాయించారని,బడ్జెట్ లో విద్యకు గత సంవత్సరం కంటే 2,200 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15% లో సగానికి మించలేదనీ వారు చెప్పారు..ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ఈ కేటాయింపు ఏ మాత్రం సరిపోదని, పున:సమీక్షించి విద్యకు బడ్జెట్ పెంచాలని అన్నారు. పలు పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయనీ నూతన భవనాలు నిర్మించాలనీ టాయిలెట్లు, త్రాగు నీటి వసతులు కల్పించాలి. అల్పాహారం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించటానికి నిధులు కేటాయించాలి. ఇంకా సిఎం హామీ ఇచ్చిన సర్వీసు పర్సన్ల నియామకం, ఉచిత విద్యుత్తు అమలు ప్రస్తావన బడ్జెట్ లో లేకపోవటం విచారకరం.



అంగన్ వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు 3వ తరగతి వరకు ప్రాథమిక విద్యను విలీనం చేయాలని నిర్ణయించటం ప్రభుత్వ విద్యారంగానికి పెద్ద దెబ్బ, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు అంగన్ వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా గుర్తించడం లేదని, ప్రాథమిక తరగతులను అంగన్ వాడీల్లో విలీనం చేయటం వలన పలు ప్రాథమిక పాఠశాలలు మూతబడే ప్రమాదం ఉందని అన్నారు. పాఠశాల విద్యలో సంస్కరణలు చేసేముందు క్షేత్రస్థాయిలో ప్రధాన భాగస్వాములైన తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు అన్నారు.